తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం,08.07.2024 పేజీలు : 08
Follow :

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తాం



**టియూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్**

మంథని**కమాన్ పూర్** (జనంసాక్షి) : జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని టియూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ అన్నారు. ఆదివారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగునూరి శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని అన్నారు. వివిధ వర్గాల సమస్యలు పరిష్కారం అయినప్పటికీ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని అన్నారు. 10 ఏళ్ల తర్వాత జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నట్లు కనబడుతుందని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ 200 గజాల ఇండ్ల స్థలాలతో పాటు, ప్రత్యేక కోటా కింద ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ పలు తీర్మానాలను చేసింది. జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టులందరికీ 200 గజాల ఇళ్లస్థలతో పాటు, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత




# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల బెడద

**కట్టలేక తల్లిదండ్రుల ఆవేదన**
**ఆన్లైన్ అనుసంధానంతో నైనా పరిస్థితులు మారేనా**

నిజామాబాద్ బ్యూరో, జులై 07(జనంసాక్షి):నిజామాబాద్ జిల్లాలోని ఆయా మండలాలతో పాటు,జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్కూల్ లకు ఏమాత్రం తగ్గని విధంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు 'లక్ష'ణంగా ఫీజు అధిక మొత్తంగా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయి. మౌలిక వసతులు అంతంతే ఉన్న ఫీజుల్లో మాత్రం తగ్గడం లేదు .ప్రత్యేక నైపుణ్యాల శిక్షణ పేరిట అదనపు రుసుములు వసూలు చేస్తున్నారు. క్రీడలు ఇతర వృత్తి విద్యా వికాసం ముసుగులో వేలాది రూపాయలను ఎంచక్కా అడిగేస్తున్నారు. దీన్ని యాక్టివిటీ ఫీజు కింద లెక్కేస్తున్నారు. ప్రవేశ రుసుముల పేరిట ప్రతి విద్యా సంవత్సరంలో కొత్త మోతను విద్యార్థుల నెత్తిన రుద్దుతు నిబంధనలు విరుద్ధంగా వీటిని అమలు చేస్తున్నారు.విడతలవారీగా చెల్లించాల్సిన ఫీజులు ఏమాత్రం ఆలస్యమైన యూనిట్ పరీక్షల సమయంలోనూ తోటి విద్యార్థుల ముందే ప్రస్తావిస్తున్నారు. నాణ్యమైన విద్యా రూపంలో ఉజ్వల భవిష్యత్తును ఇవ్వాలని ఆరాటంతో చిరు ఉద్యోగులు ఆదాయం తక్కువ ఉన్నవారు పిల్లల్ని చేర్పిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడైనా ఫీజు చెల్లింపు ఆలస్యం అయితే చిన్నారులను అందరి ముందే ఫీజులు అడగడం పసి మనసులపై ప్రభావం చూపెడుతుంది ఇది గాక ఒక పాఠశాల మరో అడుగు ముందుకేసి ఫీజు చెల్లింపుల్లో జాప్యం జరిగినట్లయితే రెండు శాతం ఇంట్రెస్ట్ తో వసూలు చేస్తామని చెప్పడం విడ్డూరం. సామాన్య మధ్య తరగతి వర్గాల పిల్లలకు ప్రైవేటు బడుల్లో చదువు మరింత ఖరీదువుతోంది. సర్కార్ బడులను కాదని అక్కడ చేర్పించే పిల్లలకు చెల్లించే ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారుతున్నాయి. ఏ ఏటికాయేడు పెరుగుతున్న రుసుములతో ఆర్థిక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ బడుల్లో వేల మంది విద్యార్థులు

# సేవలకు అభినందనలు

**జిల్లా అధికారికి ఘనంగా సన్మానం**

**కరీంనగర్ బ్యూరో, జులై 07 (జనం సాక్షి) :** కరీంనగర్ జిల్లాలోని సహకార శాఖలో జాయింట్ రిజిస్టర్/జిల్లా సహకార అధికారిక బాధ్యతలు నిర్వహిస్తూ.. ఎస్.రామాంజనేయ చార్య, జిల్లా సహకార అధికారి ఆఫీసర్ గా పనిచేస్తూ గన్నేరువరం స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెండు రోజుల క్రితం కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి గన్నేరువరం మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్, (స్పెషల్ ఆఫీసర్) గా బాధ్యతలు స్వీకరించిన ఈసందర్భంగా సహకార శాఖ తోటి ఉద్యోగులందరూ జిల్లా అధికారిని పూల భోకేతో సన్మానించి వారు ముందు ముందు మరో ఎన్నో బాధ్యతలు స్వీకరించాలని ఈ సందర్భంగా మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా



టిసిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్, కార్యదర్శి ఎస్. ప్రీత్పాల్ సింగ్, కోశాధికారి, యన్.మనోజ్ కుమార్, వీరితోపాటు గెజిటెడ్అధికారులు కార్యదర్శి కె.జమున రాణి, యం.లక్ష్మణచారి, ఆఫీస్ సిబ్బంది నాగుల మనోజ్, సయ్యద్ సాజిద్ పాషా, రఫీక నస్రీన్, రమ్య, వనిత, హసీనా, తహసీన్ సుల్తానా, రూపేష్, సుధాకర్, జి.రూప తదితరులు పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపినారు.

# ప్రజాసేవకు విరమణ ఉండదు



**– పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.**

పెద్దపల్లి,జూలై 07(జనంసాక్షి) : పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలోని మాజీ జెడ్పిటిసి సభ్యులు మాజీ ఎంపీపీ లను వైస్ ఎంపీపీ లను ఎంపీటీసీ సభ్యులను మరియు మాజీ సర్పంచ్లను ఉప సర్పంచ్లను పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా

# పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు..

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్..

గోదావరిఖని, జనంసాక్షి :
అమ్మ ప్రేమనిస్తే చెట్టు ఆయువునిస్తుందని..పచ్చని చెట్లు రేపేటి ప్రగతికి మెట్లని..ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని..పచ్చదనాన్ని పెంపొందించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు.అంతర్గాం మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద నుండి టిటిఎస్ అంతర్గాం వరకు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మొక్కలు నాటారు.ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ మాట్లాడుతూ తల్లి ప్రేమను పంచితే..చెట్టు ఆయువునిస్తుందని..పచ్చని చెట్లే రేపటి ప్రగతికి మెట్లని..పచ్చదనాన్ని పెంపొందించడం సామాజికంగా మనందరి బాధ్యత అన్నారు.వాతావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు చాలా ప్రముఖమైన పాత్ర వహిస్తున్నాయన్నారు.ప్రస్తుతం ఆధునిక ప్రపంచీకరణ నేపథ్యంలో వాతావరణ సమతుల్యత దెబ్బతిని కాలుష్యం విపరీతంగా పెరిగిపోయిన సందర్భంలో చెట్లను పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని కొంతవరకు అరికట్టవచ్చని తద్వారా ప్రాణవాయువును పెంపొందించుకోవచ్చు అని తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా చేపట్టాలని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ పిలుపునివ్వడం



జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో, తాసిల్దార్, అటవీ శాఖ గ్రామపంచాయతీ సిబ్బంది ఆయా విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు తదితరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కుటుంబ సభ్యులతో కలిసిబోనం సమర్పించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్**

రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారికి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కుటుంబంతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో..



## ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సాయి శంకర్

**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సాయి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కమాన్పూర్ లో జరిగిన టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమాన్పూర్ మండల ప్రెస్ క్లబ్ నియామకాన్ని చేపట్టారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బండ సాయి శంకర్, ప్రధాన కార్యదర్శిగా మల్యాల సురేష్ గౌడ్, కోశాధికారిగా గాదె బాలయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎండి జబ్బార్ ఖాన్, దండే కృష్ణ, ఆరేపల్లి శంకర్, పొన్నం నవీన్ కుమార్ ఎన్నికయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో ఎల్ఐసి ఏజెంట్ మృతి



పెద్దపల్లి,జూలై 07(జనంసాక్షి) : పెద్దపల్లి మంథని ఫ్లైఓవర్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపెల్లి పట్టణానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కాసనగొట్టు వేణు(50) అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే వేణు ఎల్ఐసి వృత్తిరీత్యా పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ లోని తన నివాసం నుండి గుండారం వెళ్లే క్రమంలో తన మోటార్ సైకిల్ ఏపీ 15 బీడీ హెూండా షైన్ పై మంథని ఫ్లైఓవర్ మూల మలుపు వద్ద గోదావరిఖని వైపు నుండి వస్తున్న బూడిద ట్యాంకర్ టీఎస్ 09 యూ ఐ డ్రైవర్ ఎండి గౌస్ బచ్చన్నపేట మండలం బండ నాగరాణి కి చెందిన డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా వచ్చి టక్కరి ఇవ్వడంతో తీవ్ర గాయాలు కాగా, పెద్దపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ లోని మెడికవర్ హాస్పిటల్లో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ మృతి చెందాడని, మృతుని భార్య ఫిర్యాదు మేరకు పెద్దపల్లి ఎస్సై జై లక్ష్మన్ రావు కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్మూర్ నియోజకవర్గానికి నిధులు మంజూరు.

**మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన వినయ్ రెడ్డి.**

ఆర్మూర్, జూలై 7 (జనంసాక్షి):ఆర్మూర్ నియోజక అభివృద్ధికి 1 కోటి 25 లక్షల రూపాయలు పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు నిధుల మంజూరు పత్రంను తెలంగాణా పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో వినయ్ రెడ్డి అందుకున్నారు.నియోజకవర్గంలోని నందిపేట్ లో గౌడ,పద్మశాలి,మైనారిటీ ఫంక్షన్ హాల్ కొరకు ఒక్కొక్కరికి 25 లక్షలు,కౌలు పూర్ గ్రామంలో ఎస్సీ ఫంక్షన్ హాల్ పొడిగింపుకు 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు వినయ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.







## దొండకాయల మాలల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**దుర్గభవానీ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న పవన కృష్ణ శర్మ.**

**కోలాటం ఆడుతున్న శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు**

**కరీంనగర్ బ్యూరో, జులై 07 (జనం సాక్షి) :** కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు దొండకాయల మాలల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ బాధ్యులు మమతారెడ్డి, ట్రస్ట్ సభ్యుల కోలాట నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## అఖిల భారత యాదవ మహాసభ కార్యవర్గం ఎన్నిక

**మంథని, (జనంసాక్షి) :** అఖిల భారత యాదవ మహాసభ కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. మంథని పట్టణం ఎస్ఎల్బి గార్డెన్ లో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందేవేణ రాజేందర్, జిల్లా కార్యదర్శి ఉడత పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో అఖిలభారత యాదవ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షునిగా పర్శవేన మోహన్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పేగడ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కనగంటి ఓదెలు యాదవ్, వేముల లచ్చన్న యాదవ్, జనరల్ సెక్రటరీగా బాస అశోక్ యాదవ్, జాయింట్ సెక్రటరీగా రాజనవేన సధయ్య యాదవ్, సెక్రటరీగా ఎలవేణి సమ్మయ్య, యూత్ అధ్యక్షులుగా పీడుగు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దొరగోర్ల రవీందర్, ఉపాధ్యక్షునిగా పంచిక హర్ష వర్ధన్, జాయింట్ సెకరెట్రిగా బురుగుల రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ దరవేని నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు తోట్ల తిరుపతి యాదవ్, రాష్ట నాయకులు పర్శబక్కన్న యాదవ్, మాజీ సర్పంచ్ లు కనవెన శ్రీనివాస్ యాదవ్, కనవెన కొమురయ్య యాదవ్, కట్టెకొల్ల సదానందం, కవాటి సమ్మయ్య, పెరవేని లింగయ్య, అమ్మకూటి మల్లేష్, మామిడి దేవేందర్, మోతుకు రాజబాబు, సింగాణవెన కుమార్, గోపు సంతోష్, పర్శ సంతోష్ కుమార్, పరిష శ్రీనివాస్, తిప్పణ వేణి కుమార్, కావటి సందీప్, జగిరీ కుమార్, సల్ల సమ్మయ్య, పులగొర్ల బనయ్య, సాల్పల గట్టయ్య, పోతవేని మధుకర్, కాసు మహేష్, కట్టేకొల్ల సమ్మయ్య, తదితరుల యాదవులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు విరమణ ఉండదు

సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలకు సేవ చేసిన ఐదు సంవత్సరాల కాలం ప్రజల్లో ఉండి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల చెంతకు తీసుకుపోయి అవగా హన కల్పించామని, పదవి విరమణ మాత్రమే. కానీ ప్రజా సేవకు వీరమనే ఉండదన్నారు.



## పేరుకుపోతున్న మురికి నీరు

ముత్తారం జనంసాక్షి/ముత్తారం మండలం కేశన్ పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని తేనుగు పల్లె గ్రామంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు పైన పోతున్న గ్రామ ప్రత్యేక అధికారి గానీ పంచాయతీ కార్యదర్శి చెప్పిన కూడా పంట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇలానే రోడ్డు పైన నీరు పేరుకపోవడం వలన దోమలు సంచరించి గ్రామ ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరు నిల్వ కాకుండా చేపట్టాలని చెప్పటాలని గ్రామస్తులు కోరుతున్నారు

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తాం

ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లుగానే, జర్నలిస్టులం దరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే జర్నలిస్టులు పనిచేసే వృత్తి ప్రమాదకరమైందని, ఈ నేపథ్యంలో జర్నలిస్టులందరికీ రైతు బీమా వలే 10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్నటువంటి హెల్త్ కార్డులకు భిన్నంగా, ప్రత్యేకంగా జర్నలిస్టులందరికీ 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో అవసరమైతే జర్నలిస్టుల పరంగా చెల్లించే ప్రీమియం లో తాము భాగస్వాములు అవుతామని చెప్పారు. జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రభుత్వ పరంగా మనకు రావాల్సిన హక్కులను సాధించి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు వంశీ దయానంద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్, గాండ్ల శ్రీనివాస్, దాడుల నివారణ కమిటీ చైర్మన్ సిపెల్లి రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, పాలకుర్తి విజయ్ కుమార్, పోతరాజు సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, కోశాధికారి పెండ్యాల రామ్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్, సంయుక్త కార్యదర్శి బాలసాని రాజయ్య, కె ఎస్ వాసు, జక్కని సత్యనారాయణ, సురభి శ్రీధర్, కె చంద్రమోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె బాలయ్య, బాల శివప్రసాద్, గిరవేణ రాకేష్, జ్యోతుల ప్రవీణ్, మహేందర్ రెడ్డి, జల్లి శంకర్, కే ఎల్ మూర్తి యాదవ్, ఆరెల్లి మల్లేష్, ఆకుల రమేష్, దబ్బేట శంకర్, గడ్డం రవీందర్, శ్యామ్, పెద్దపల్లి, మంథని, ధర్మారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమౌళి, అంకరి కుమార్, తిరుపతి రెడ్డి, కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు బండ సాయి శంకర్ జబ్బర్ ఖాన్ మల్యాల సురేష్ గాదే బాలయ్య దండే కృష్ణ ఆరెపల్లి శంకర్ పాల్గొన్నారు.

**కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సాయి శంకర్**

కమాన్పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సాయి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కమాన్పూర్ లో జరిగిన టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమాన్పూర్ మండల ప్రెస్ క్లబ్ నియామకాన్ని చేపట్టారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బండ సాయి శంకర్, ప్రధాన కార్యదర్శిగా మల్యాల సురేష్ గౌడ్, కోశాధికారిగా గాదె బాలయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎండి జబ్బార్ ఖాన్, దండే కృష్ణ, ఆరేపల్లి శంకర్, పొన్నం నవీన్ కుమార్ ఎన్నికయ్యారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల బెడద

విద్యానభ్యసిస్తున్నారు. ప్రతి సంవత్సరం 10 శాతానికి మించిన ఫీజును పెంచరాదని ప్రభుత్వం సిఫారసు చేసింది కానీ చాలా విద్యాలయాల్లో ఆ విషయమే పట్టించుకోవడం లేదు.

**పర్యవేక్షణ పెంచితే మేలు**

ఎప్పటికప్పుడు ప్రైవేటు విద్యాలయాల స్థితిగతుల పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యమే కనిపిస్తోంది. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అడపాదడపా అందుతున్న అధికారులు చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండడం లేదు. దీంతో కొన్ని బడులు తమ పంథా వేరనే విధంగా వేలాది రూపాయల ను ప్రతి విద్యా సంవత్సరంలో పెంచుకుంటూ పోతున్నాయి ఏటా 10 శాతం నిబంధన ఎక్కడ అమలవ్వకపోగా 15 నుంచి 20 శాతం పెంచిన వాటి సంఖ్య ఎక్కువగానే ఉండటం గమనార్హం. మౌలిక వసతులు సహా ఇతర సౌకర్యాలు సరిగ్గా లేనిబడుల్లోనే అర లక్ష వరకు వసూలు చేస్తున్నారు. భవనాల హంగులు,ఇతర ఆర్భాటాలను చూపిస్తున్న వాటి చెంతన ట్యూషన్ ఫీజు, ఇతర ఫీజులు కలిపి అర లక్షకు పైగా రుసుమును ఒక్కో విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నాయి ప్రస్తుతం విద్యాశాఖ ఈ ఫీజుల విషయంలో ఆన్లైన్లో అనుసంధించాలని ప్రతిపాదన ఆచరణకు నోచుకుంటే చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులకు మేలు జరగనుంది.

# ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం



**గోదావరిఖని, జనం సాక్షి:** స్థానిక ప్రధాన చౌరస్తా లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడులను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం గోదావరిఖని నాయకులు మాతంగి కుమార్ ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చల రజని కాంత్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మరియు ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చల రజనీకాంత్, ఎంఎస్పి రాష్ట్ర నాయసులు ఉప్పులేటి పర్వతాలు, మంద కోమురమ్మ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు రాసపల్లి రవికుమార్ మాట్లాడుతూ, ఎంఆర్పిఎస్ ఏర్పడి నేటికి 30 సం"లు పూర్తి చేసుకున్నందున ప్రకాశం జిల్లా ఈదుమూడీ గ్రామంలో ఏర్పడిన ఉద్యమం ఎన్నో సామాజిక కోణాల్లో ఉద్యమాలు చేసి ఫలితాలు సాధించింది. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆరోగ్యశ్రీ మరియు వృద్ధులు, వికలాంగుల పెన్షన్లు మరియు రేషన్ బియ్యం కోటా పెంపుదలలో కూడా ఎంఆర్పిఎస్ అలుపెరగని పోరాటాలు చేసి సాదించడం జరిగింది. అదేవిధంగా ఎస్సి లల్లో 59 కులాలకు సమానంగా సామాజిక న్యాయం జరగాలంటే, వర్గీకరణ చేయాల్సిన అవసరం ఎంతైన వుంది. మందకృష్ణ మాదిగ నేతృత్వాన అతితక్కువ కాలంలో వర్గీకరణను సాధించుకుంటామని తెలియజేస్తూ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.....ఈ కార్యక్రమంలోఎంఆర్పిఎస్ - ఎంఎస్ పి నాయకులు పల్లె బాపు దశరథం, రాజయ్య, రాంబాబు, మాటూరి నర్సింగం, రమేష్, స్వామి, బాబా తదితరులు పాల్గొన్నారు.

# పికె రామయ్య కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం



**గోదావరిఖని, జనం సాక్షి:**గోదావరిఖని కంటి వైద్య నిపుణులులక్కం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ లోని పీకే రామయ్య కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.కార్పొరేటర్ ఎన్వి రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా 200 మంది నిరుపేదలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఉచితంగా మందులు, చుక్కల మందులు పంపిణీ చేశారు.అలాగే అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్కం బిక్షపతి, నాయకులు మడిపెల్లి మల్లేష్, ఆర్ఎంపి జలీల్ పాష తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఆర్ నిధులతో ఎస్సీ హాస్టల్

## ఎమ్మెల్యే మక్కన్ సింగ్



**గోదావరిఖని,,జూలై 7 జనం సాక్షి:**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పాత మున్సిపల్ పక్కన 48వ డివిజన్ సీఎస్ఆర్ ఫండ్ రెండు కోట్లతో ఎస్సీ హాస్టల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామ గుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ హాజరయ్యారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



**ఇబ్రహీంపట్నం ,జూలై 7,( జనం సాక్షి)** ఇబ్రహీంపట్నం మండలంలో ని ఎర్దండి గ్రామంలో శ్రీ పావని క్రిటికల్ కేర్ , మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం నాడు గ్రామపంచాయితీ కార్యాలయం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పెద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఎంబిబిఎస్ , ఎండి (జనరల్ మెడిసిన్ ) , డా. పావని రెడ్డి ఎంబిబిఎస్ లు తమ వైద్య సిబ్బందితో కలసి శిబిరానికి వచ్చిన 282 మంది ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి, టాబ్లెట్స్ అందించారు. ఈ సందర్భంగా డా .శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గ్రామానికి తన వంతుగా పేద ప్రజలకు వైద్య శిబిరం నిర్వహించి మందుల అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా గ్రామస్తులకు ఎల్లప్పుడు వైద్యం విషయంలో కావలసినవారికి తగిన సూచనలు , సలహా, సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ , డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, పావని రెడ్డి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ బాశెట్టి రాధ గణేష్ , సామాజిక వేత్త దాసరి గంగానర్సయ్య , గూడ రమేష్ , గాండ్ల రాజేందర్ , పెద్దిరెడ్డి శ్రీధర్ రెడ్డి, నిరటి రతన్ , కట్కం మహేష్, కూరగాయల సంతోష్ , దాసరి నవీన్ , తదితరుల పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల ను సన్మానించిన అభివృద్ధి కమిటీ



**ఇబ్రహీంపట్నం , జులై 07,(జనం సాక్షి)**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ప్రజాప్రతినిధులను గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎడిపల్లి గంగారెడ్డి, సభ్యులు అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తాజా మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ-సత్యం, తాజా మాజీ ఎంపీటీసీ దేశెట్టి మమత -రాజరెడ్డి దంపతులను ,తాజా మాజీ ఉపసర్పంచ్ అసతి పెద్దరాజం ను శాలువలతో సన్మానించారు. గ్రామానికి సేవలు అందించిటం పట్ల అభినందించారు.ఈ కార్యక్రమంలో ,యామాపూర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి గంగారెడ్డి,ఉపధ్యక్షుడు గోడిసెల భుమేష్ గౌడ్,కోశాధికారి పుప్పాల నరేందర్,రిటైర్ రాపర్తి దేవేందర్ నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజరెడ్డి, అసతి పెద్ద రాజం, కమిటీ సభ్యులు అంకతి రాజన్న,ఎస్కిల శ్రీనివాస్,నూనే సంతోష్,రాధరపు లింగం, గుడ్ల రాజేందర్,పల్లి పెద్దులు,మెగిలి స్వామి దాస్,తరి రాజ్ కుమార్,పట్నం లక్ష్మణ్,అక్కపెళ్లి గోపాల్,గాందారి శ్రీకాంత్, అల్లకుంట లస్మయ్య ,గంగనాల లష్కర్ సత్తయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగనాల ఆయకట్టు నీటి విడుదల

## 3 వేల ఎకరాలకు అందనున్న సాగునీరు

## వరి పంట సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు



**ఇబ్రహీంపట్నం , జూలై 7 ,(జనం సాక్షి)**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గోదావరి నది తీరంపైన ఉన్న గంగనాల ఆయకట్టు నీటిని అదివారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో విడుదల చేశారు.ముందుగా గోదావరి అమ్మకు తెప్ప తిసి మెక్కులు చెల్లించి పుజలు నిర్వహించారు.అనంతరం గేట్ సహాయంతో గ్రామ ప్రజాప్రతినిధులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొని ఆయకట్టుకు నీరునువిదుదల చేశారు. గంగనాల ఆయకట్టు క్రింద ఇబ్రహీంపట్నం మండలంలో వేములకుర్తి,యామాపూర్, ఫకీర్కొండాపూర్, మల్లాపూర్ మండలం లో నడికుట, మొగిలిపేట్, ఓబులపూర్, సంగెం శ్రీరాంపూర్, దాంరాజ్ పల్లి గ్రామల ఆయకట్టుకు నీరుఅందుతోంది. దీంతో దాదాపు 3 వేల ఎకరాల కు సాగునీరు అందుతోంది. రైతులు అయకట్టు క్రింద వానకాలం, వేసవికాలలో అయకట్టు లో రైతులు పంటలు సాగు చేసుకుంటారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి గంగారెడ్డి,ఉపధ్యక్షుడు గోడిసెల భుమేష్ గౌడ్,కోశాధికారి పుప్పాల నరేందర్ ,రిటైర్ రాపర్తి దేవేందర్,యామపూర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజరెడ్డి, లష్కర్ సత్తయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బోధన్, జులై 7 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఎమ్మార్పీ ఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణ అధ్య క్షులు తాడెం అబ్బయ్య మాదిగ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 59వ పుట్టిన రోజు వేడుకలను మాదిగ బిడ్డ బాలుడు సుశీల్ చేత కేక్ కట్ చేసి జన్మ దిన వేడుకలను ఘనంగా కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డల్లా సురేష్ మహాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, బోధన్ మండల నాయకులు కన్నేకర్ గంగాధర్ మాదిగ, బైరంపల్లి శంకర్ మాదిగ, గంధమాల చంద్రయ్య మాదిగ, గంగన్ నరసింహులు మాదిగ, వినోద్ మాదిగ ,కుమార్ మాదిగ, భాషోల సాయిలు మాదిగ, మహజన నాయకులు అవుట్ల భాస్కర్, జిల్లా మహిళా నాయకురాలు పిల్లనగోయిల సావిత్రి మాదిగ, బాలమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ అవార్డును గంగాకిషన్ కు అందజేత

### ప్రశంసించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఐపిఎస్ అధికారి అక్షయ్ అనిల్




**ఆర్మూర్, జూలై 7 ( జనం సాక్షి):** ఆర్మూర్ క్షత్రియ సమాజ్ కు చెందిన బొబిడే గంగా కిషన్, సునీత దంపతులకు రాష్ట్ర ఉత్తమ సేవ అవార్డును మహారాష్ట్రలోని నాసిక్ కు చెందిన ఐపిఎస్ అధికారి అక్షయ్ అనిల్, క్షత్రియ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ రవీందర్ లు అందజేశారు. సికింద్రాబాద్ లోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ప్రాంతీయ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇన్స్పిరేషన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తమ సేవా అవార్డు అందుకున్న గంగాకిషన్ ను అభినందించారు. ఆర్మూర్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన గంగా కిషన్ గత కొన్ని సంవత్సరాలుగా క్షత్రియ సమాజ్ తోపాటు నవనాథ సిద్దుల గుట్టపై డైరెక్టర్ గా, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఉంటూ అనేక సేవలందించినందుకు గాను రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ బాల్ కిషన్, రాష్ట్ర కార్యదర్శి టంక్ విష్ణు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్జాపూర్ శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి వైద్య దినేష్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, కౌన్సిలర్, న్యాయవాది సంగీత ఖాందేష్, ఆర్మూర్ క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, సంయుక్త కార్యదర్శులు షికారి శ్రీనివాస్, సంతని విజయ్, సాత్ పుతే శ్రీనివాస్, సంతని అశోక్, యువజన సమాజ్ కార్యదర్శి దుమాని నీరజ్, మాజీ అధ్యక్షులు జివి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై నా ప్రధాన ఎజెండా

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్



**యైటీంక్లయిన్ కాలని జూలై 07 (జనం సాక్షి):** రామగుండం నగ ర పాలక సంస్థ లోని 17,18 డివిజన్ ప్రజా సమస్యల పరిష్కాంానికైనా ప్రధాన ఎజెండాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా డివిజన్ బాట రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 17,18 వ డివిజన్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మున్సిపల్, సింగరేణి ఆర్జిటు అధికారులతో కలిసి పర్యటించారు. అల్లూరు హనుమాన్‌నగర్,, సంతోష్ నగర్ లో పేరుక్కుపోయిన నాలాలను పెరుకు పోయిన చెత్తను తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసు కోవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఆదివారం కాలనీలోని 17వ 18వ డివిజన్ బాటలో భాగంగా ఎమ్మెల్యే డివిజన్ ప్రజలతో మమేకమవుతూ వారి ఇళ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి మరీ తెలుసుకొని తప్పకుండా సమస్యలకు పరిష్కారం చూపుతానని, అదే విధంగా డివిజన్లో పెండింగ్ ఉన్న రోడ్ల గురించి అలాగే నాళాలలో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తీసివేయాలని వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అధి కారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. అలాగే డివిజన్లలో మౌలిక వసతుల రూపకల్పన నా ప్రధాన ఎజెండాయని ఎవరైనా తమ విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే నాకు తెలుపాని వారిపై తగు చర్యలు తీసుకుంటాన్నారు. అలాగే 8ఇంక్లైన్ కాలనీలో పేద విద్యా ర్థుల సౌకరా ర్థం ప్రతి ఒక్కరికి విద్య అందుబా టులో ఉండాలని దృఢ సంకల్పంతో ప్రాథమిక పాఠశాల విద్యా కేంద్రంగా ఉన్న సదరు పాఠశాలను ఉన్నత పాఠశాలగా త్వరలోనే మారుస్తామని తప్పకుండా పాఠశాలకు సంబంధించిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తానని విద్యార్థులతో మాట్లాడుతూ తన దృష్టికి తీసుకవచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎల్వీ సూర్యనారాయణ, ఇతర సివిల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి, జీ. రాజేష్, ద్యావనపల్లి చక్రపాణి, శంకర్‌నాయక్, సాగంటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు హెూం శాఖ సహాయ మంత్రి పర్యటన



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 7 (జనంసాక్షి).** రేపు వేములవాడ నియో జకవర్గంలో కేంద్ర హెూం శాఖ సహా య మంత్రి బండి సంజయ్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామ కృష్ణ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఎంఎల్ఏ లకి ఇచ్చే నిధులు కూడ ప్రతిపక్ష ఎంఎల్ఏల ప్రాంతాలకు ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. గతంలో కెసిఆర్ చేసిన తప్పులను కాంగ్రెస్ వారు కూడా అదే బాటలో వెళ్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజలందరూ గమనిస్తు న్నారని,ఎన్నికల్లో బిఆర్ఎస్ కంటే ఎక్కువగా హామీలు ఇచ్చి గెలుపొందారని, ఎన్నికల హామీలపై వారు మాట్లాడకుండా కేవలం ప్రతి పక్ష ఎంఎల్ఏలను పార్టీలోకి చేర్చుకునే కార్యక్రమం చేపడుతున్నారన్నారుఅయన వెంట బిజెపి నాయకులు కుమ్మరి శంకర్,, రేగుల సంతోష్ బాబు లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జైతాపూర్ ఎంపీటీసీని సన్మానించిన గ్రామస్తులు



**ఎడపల్లి, జూలై 7 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జైతాపూర్ ఎంపిటిసి బద్దోల్ల పద్మ దంపతులను ఆదివారం పోచారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ స్వగ్రామం పోచారం కావడంతో నేడు గ్రామస్తులు ఎంపీటీసీ బద్దోల్ల పద్మ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి బద్దొల్ల పద్మ ముత్తన్న మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా తమ ఎంపిటిసి పరిధిలోని జైతాపూర్, ధర్మారం, పోచారం గ్రామాల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు తన పదవి కాలంలో గ్రామస్తులు చూపిన ఆదరాభిమానాలు ఎప్పటికీ మరువలేనని భవిష్యత్తులో ప్రజల కోరిక మేరకు ప్రత్యక్ష రాజకీయాలలో పోటీకి సిద్ధంగా ఉన్నానని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు అశోక్, ఇస్తారి, , కట్ట సుధాకర్, సంతోష్, సాయిలు, రాంచందర్, శివ తదితరులు ఉన్నారు.

## వివిధ వృత్తి విద్యా కోర్సులు నేర్పించుటకు ఫాకల్టిల నుండి దరఖాస్తుల ఆహ్వానం

### ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

**యైటీంక్లయిన్ కాలని జూలై 07 (జనం సాక్షి):** 2024-25 సంవత్సరాని కిగాను సింగరేణి సేవా సమితి ఆర్జీ-2 ఆద్వర్యంలో నిర్వహించు వృత్తి విద్యా కోర్సులైన టైలరింగ్, మగ్గం, భ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్సులు నేర్పించుటకు ఫాకల్టిల (టీచర్స్) నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ, డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖా స్తుల తో పాటు నేర్పించు కోర్సు సర్టిఫికెట్స్, అనుభవం, విద్యార్హత సర్టిఫికెట్స్, ఆదార్ కార్డ్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆర్జీ-2 నందు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై పర్సనల్ డిపార్ట్మెంట్ నందు సంప్రదించాలన్నారు. దరఖాస్తులను 15న లోపు అందజేయాలని తెలిపారు.

